క్లుప్తంగా

వృద్ధాశ్రమంలో అనాథ జంటకు వివాహం



కృష్ణంపాలెంలోని వృద్ధాశ్రమంలో ఆదర్శ వివాహానికి హాజరైన ప్రజాప్రతినిధులు

దేవరపల్లి: కృష్ణంపాలెంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మెమోరియల్ ట్రస్ట్ వయోవృద్ధుల ఆశ్రమంలో శనివారం అనాథ జంట ఆదర్శ వివాహం చేసుకున్నారు.జిల్లాలోని బిక్కవోలుకు చెందిన బడంగి బాబూరావు రోడ్డు ప్రమాదంలో తన కాలు పోగొట్టుకున్నాడు. దాదాపు ఐదేళ్లుగా అతడు ఇక్కడి వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నాడు. దివ్యాంగుడైన బాబూరావును ధవళేశ్వరానికి చెందిన బచ్చు సుజాత వివాహం చేసుకోవడానికి ముందుకొచ్చింది. వీరిద్దరికి ఆశ్రమం నిర్వాహకురాలు, పెద్దలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో శనివారం ఆదర్శ వివాహం జరిపించారు. ఈ వేడుకకు జెడ్పీటీసీ సభ్యురాలు పొట్టి స్వర్ణలత, ఎంపీటీసీ సభ్యుడు సత్తి జగదీశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల మహిళా కన్వీనర్ కదలి హైమావతి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్తి సాయి ఈశ్వరరెడ్డి, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కుటుంబ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కోటసత్తెమ్మ ఆలయం మూసివేత

నిడదవోలు రూరల్: పాక్షిక చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకుని మండలంలోని తిమ్మరాజుపాలెంలో కొలువైన కోటసత్తెమ్మ వారి ఆలయాన్ని శనివారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి తాత్కాలికంగా మూసి వేశారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు అర్చకులు అమ్మవారి ఆలయ ద్వారాలను తెరిచి సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తామని ఆలయ ఈఓ బళ్ల నీలకంఠం (శివ) శనివారం తెలిపారు.

పెరవలి మండలంలో..

పెరవలి: పాక్షిక చంద్ర గ్రహణం సందర్భంగా అన్నవరప్పాడులోని వేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని శనివారం రాత్రి ఏడు గంటలకు మూసివేశారు. అలాగే మండలంలోని శైవ క్షేత్రాలైన మల్లేశ్వరంలోని కపిల మల్లేశ్వరస్వామి, పిట్టల వేమవరంలోని మహాలక్ష్మి అమ్మవారి, ఖండవల్లిలోని కనకదుర్గమ్మ, ముక్కామలలో సోమేశ్వరస్వామి వారి ఆలయాలను కూడా రాత్రి ఏడు గంటలకు మూసివేశారు. ఆదివారం తెల్లవారు జాము 4 గంటలకు సంప్రోక్షణ చేశాక అన్నవరప్పాడులోని వేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని తెరిచి భక్తుల దర్శనాలకు అనుమతిస్తామని ఆలయ ఈఓ మీసాల రాధాకృష్ణ తెలిపారు.

అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

దేవరపల్లి: దేవరపల్లి దళితవాడలో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. కోడి మార్తమ్మ అనే మహిళ ఇంట్లో మంటలు వ్యాపించడంతో పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లోని విలువైన వస్తువులు, దుస్తులు కాలిపోయినట్టు బాధితురాలు మార్తమ్మ తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్టు తహసీల్దార్ ఎం.రామకృష్ణ చెప్పారు. ఆస్తి నష్టం విలువ సుమారు రూ.1.50 లక్షలు ఉంటుందని అంచనా వేశామన్నారు. బాధితురాలికి ఎంపీపీ కేవీకే దుర్గారావు, సర్పంచ్ కడిమి వీరకుమారి బియ్యం, చీర, నగదు అందజేశారు.

సంక్షేమ రాజ్యం జగన్‌తోనే సాధ్యం

- హోం శాఖ మంత్రి తానేటి వనిత
- చాగల్లు, మీనానగరం, కానూరుల్లో గడప గడపకూ..

చాగల్లు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. చాగల్లు–5, 2 సచివాలయాల పరిధిలోని మీనానగరం, చాగల్లు గ్రామాల్లో శనివారం ఆమె గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆమె గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజల తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగ్రోతు సురేంద్రకుమార్, పార్టీ మండల గౌరవాధ్య, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, చాగల్లు, చిక్కాల సర్పంచులు ఉన్నమట్ల మన శ్శాంతి, కొయ్యే మణి తదితరులు పాల్గొన్నారు.



మీనానగరంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి తానేటి వనిత



కానూరులో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడికి హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళ

కానూరులో..

పెరవలి: అర్హత ఉంటే ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు ఇంటి వద్దకే వస్తాయని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని కానూరులో శనివారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కొమ్మిశెట్టి రాము, సర్పంచ్ బావన మధు తదితరులు పాల్గొన్నారు.

కాపు నేతలపై దాడులను ప్రతిఘటిస్తాం

మంత్రి అంబటిపై దాడిని ఖండించిన వైఎస్సార్ సీపీ కాపు నేతలు



విలేకరులతో మాట్లాడుతున్న కాపు నేతలు

కొవ్వూరు: రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుపై కమ్మ సామాజిక వర్గానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఖమ్మంలో జరిపిన దాడి హేయమైన చర్య అని వైఎస్సార్ సీపీ కాపు సంఘ నేతలు పేర్కొన్నారు. మంత్రిపై దాడిని వారు తీవ్రంగా ఖండించారు. కొవ్వూరు ఎస్ఎఫ్ఎస్ కేబుల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాడులతో కాపు నేతలను భయపెట్టాలని చూస్తే ఉపేక్షించ బోమన్నారు. కాపులను రాజకీయంగా ఎదగకుండా భయభ్రాంతులకు గురి చేయాలని టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు. ఇలాంటి దాడులు భవిష్యత్తులో పునరావృతమైతే ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు తోట రామకృష్ణ, తాడిపూడి సర్పంచ్ నామా శ్రీనివాస్, పార్టీ తాళ్లపూడి మండల ప్రధాన కార్యదర్శి బండ్రెడ్డి సత్యనారాయణ, పార్టీ పట్టణ శాఖ గౌరవాధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, గంగ్రోతు శివరామకృష్ణ, యాళ్ల నరసింహారావు, మండిగ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

భోజనశాల, సైకిల్ షెడ్‌కు భూమిపూజ



మద్దూరులో హైస్కూల్లో భూమి పూజ చేస్తున్న హోం మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: మద్దూరు జెడ్పీ హైస్కూల్లో నిర్మించే భోజన శాల, సైకిల్ షెడ్‌లకు హోం మంత్రి తానేటి వనిత శనివారం భూమిపూజ చేశారు. ఈ నిర్మాణాలకు రూ.20 లక్షల విరాళం అందజేసిన ప్రముఖ చాక్లెట్ తయారీ సంస్థ క్యాడ్బరీను మంత్రి అభినందించారు. ఎంపీపీ కాకర్ల నారాయుడు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, మద్దూరు సొసైటీ అధ్యక్షుడు తోట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మీనానగరంలో కొత్త విద్యుత్తు స్తంభాలు

- గడప గడపకూలో ప్రజల విజ్ఞప్తి
- 24 గంటల్లోగా పరిష్కారం

చాగల్లు: చాగల్లు శివారు మీనానగరంలో విద్యుత్తు శాఖ అధికారులు శనివారం కొత్తగా స్తంభాలు ఏర్పాటు చేశారు. దాంతో ఆ గ్రామస్తుల సమస్య పరిష్కారమైంది. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా హోం మంత్రి తానేటి వనిత శుక్రవారం ఆ గ్రామంలో పర్యటించారు. తమ ఏరియాలో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్పించాలని స్థానికులు ఈ సందర్భంగా మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి వనిత ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో 24 గంటలు గడవకుండానే మీనానగరంలో అధికారులు కొత్తగా 12 స్తంభాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనితకు వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగ్రోతు సురేంద్రకుమార్, పార్టీ మండల శాఖ గౌరవాధ్యక్షుడు జుట్టా కొండలరావు, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కజొన్న పొత్తుల అలంకరణలో శ్రీవారు

పెరవలి: శనివారం కావడంతో మండలంలోని అన్నవరప్పాడులో కొలువైన వేంకటేశ్వర స్వామి వారిని వేలాదిగా భక్తులు దర్శించుకున్నారు. పౌర్ణమి సందర్భంగా స్వామి, అమ్మవార్లను రకరకాల పూలు, మొక్కజొన్న పొత్తులతో అలంకరించారు.

గెలుపు కోసం సైనికుల్లా పనిచేద్దాం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పట్టణంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి సైనికుల్లా పని చేద్దామని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు పిలుపునిచ్చారు.'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమంపై శనివారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు అవగాహన శిబిరం నిర్వహించారు. పట్టణంలోని కాపు కల్యాణ మండపంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమంలో వార్డు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు భాగస్వాములు కావాలన్నారు. వారు తమ పరిధిలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత జగనన్న ప్రభుత్వంపై ప్రజలు ఎంత మేర సంతృప్తికరంగా ఉన్నారో తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజలు లబ్ధి పొందిన విధానాన్ని వారికి తెలియజేయాలన్నారు. ప్రతి ఇంట్లో కనీసం 10 నిమిషాల పాటు గడిపి మన స్ఫూర్తిగా జగన్‌ను సీఎం కావాలని ఆకాంక్షిస్తూ ప్రజలను కోరాలని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రధానంగా పట్టణంలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ముందుగా మీరంతా అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు సూచించారు. ముందుగా ఎల్ఈడీ స్క్రీన్ పై నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను డాక్యుమెంటరీ రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ముంగండి కృపానందం, పట్టణ కార్యదర్శి గాజుల రంగారావు, జిల్లా కార్యదర్శి మద్దిపాటి ఫణీంద్ర, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే వజీరుద్దీన్, జేఏసీ జిల్లా కన్వీనర్ రమేష్, జేఏసీ పట్టణ కన్వీనర్ ఎస్కే చాన్‌బాషా, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అందరికీ వైద్యం జగనన్న లక్ష్యం

- గోపాలపురం ఎమ్మెల్యే వెంకట్రావు
- ఆరు చోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు
- ఉచితంగా మందుల పంపిణీ

నల్లజర్ల: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ ఉద్దేశమని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. పోతవరం పీహెచ్‌సీ పరిధిలోని తెలికిచెర్ల–2 సచివాలయం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ బండి చిన నాగరాజు (చిట్టి) ఉప సర్పంచ్ నక్కా నాగసత్యనారాయణ (పండు)ప్రారంభించారు. శిబిరానికి హాజరైన ఎమ్మెల్యే ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వైద్యం చేయించుకోవడానికి వచ్చిన వృద్ధుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో శ్రావణి (గైనకాలజిస్ట్), విఘ్నేశ్వరరెడ్డి (ఎండీ జనరల్) 532 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. వారిలో ఎనిమిది మందిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. పీహెచ్‌సీ డాక్టర్లు సిరాజుద్దీన్, వెంకట్రావు, రాజశేఖర్ పాల్గొన్నారు.



తెలికిచెర్లలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

మద్దూరులో..

కొవ్వూరు: మండలంలోని మద్దూరు మండల పరిషత్ స్కూల్లో నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత శనివారం ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు. శిబిరంలో వైద్యులు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ (నారాయుడు), జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు తోట నారాయణ, తోట రామకృష్ణ, పుసులూరి రామకృష్ణ పాల్గొన్నారు.

వేగేశ్వరపురంలో 300 మందికి..

తాళ్లపూడి: మండలంలోని వేగేశ్వరపురంలో సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి రమణ నాయక్, ఇతర వైద్యులు 300 మంది రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరాన్ని సందర్శించిన ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, ఇతర నాయకుల చేతుల మీదుగా రోగులకు మెడికల్ కిట్లు అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్లు పౌష్టికాహార స్టాల్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు రావిపాటి లక్ష్మణరావు, పార్టీ మండల శాఖ గౌరవాధ్యక్షుడు సిద్ధంశెట్టి కృష్ణ, నాయకులు తోట రామకృష్ణ, బండి అబ్బులు, నామా ప్రకాశం, శూలా పోశియ్య,ఎంపీడీవో వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



వేలివెన్నులో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

వేలివెన్నులో 421 మందికి..

ఉండ్రాజవరం: మండలంలోని వేలివెన్ను–2 సచివాలయం పరిధిలోని పీఏసీఎస్ వద్ద సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వేలివెన్ను పీహెచ్‌సీ డాక్టర్ ఎస్‌జే ఇర్ఫాన్ (జనరల్ మెడిసిన్) ఆధ్వర్యంలో ఉషాదేవి (జనరల్ సర్జన్), ముకుంద (ఆర్థోపెడిక్), శాంతికమల (నేత్ర వైద్యురాలు) 421 మందికి వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సందర్శించిన నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి రోగులను పలకరించి, వారి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం వేలివెన్ను గ్రామంలో వైఎస్సార్ జలకళ పథకంలో మంజూరైన మోటర్ బోర్లను ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ బ్రహ్మానందం, ఎంపీటీసీ సభ్యురాలు మల్లిపూడి పాప, జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, ఎంపీడీవో జీఆర్‌కే రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి అగ్రహారంలో 401 మందికి..

పెరవలి: మండలంలోని కొత్తపల్లి అగ్రహారంలో నిర్వహించిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు 401 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స నిమిత్తం ఒకరిని ఉన్నతాసుపత్రికి రిఫర్ చేశామని స్థానిక వైద్యుడు సీహెచ్ విజయకుమార్ తెలిపారు. రోగులకు ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో పిల్లల, నేత్ర, సాధారణ, వైద్య నిపుణులు ఎస్.స్వాగత్, పి.రవికుమార్, మిల్టన్, హేమరాజులు రోగులకు సేవలు అందించారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు నక్కా పాలేశ్వరరావు, పార్టీ నాయకులు పాల వేంకటేశ్వరరావు, కోర్ల ఉదయ భాస్కరరావు, పిల్లా శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

రావిమెట్లలో 604 మందికి..

నిడదవోలు రూరల్: మండలంలోని రావిమెట్లలో నిర్వహించిన సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, సర్పంచ్ కాల్దారి విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ఉప్పులూరి తేజశ్రీ ప్రారంభించారు. సమిశ్రగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎ.అమరేంద్ర పర్యవేక్షణలో స్పెషలిస్ట్ డాక్టర్లు 604 మంది రోగులను పరీక్షించారు. మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షురాలు ఎ.పద్మలత శిబిరాన్ని పరిశీలించి రోగులతో మాట్లాడారు. సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉప్పులూరి రామకృష్ణ, కె.శ్రీను, మిద్దే శ్రీను, ఎంపీడీఓ పి.శామ్యూల్, వివిధ పంచాయతీల సర్పంచులు, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.